# తొలి వెలుగు

శనివారం, 24 జులై 2021

www.tolivelugu.com

హైదరాబాద్ | తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## లగ్జరీ బస్సు దగ్ధం




**హైదరాబాద్ ప్రతినిధి, జులై 23(తొలి వెలుగు):** తెలంగాణప్రగతిరథచక్రాలుప్రయాణికులకు చుక్కలు చూపిస్తున్నాయి. నడిరోడ్డుపై రన్నింగ్ లో ఉన్న ఆర్టీసీ బస్సు టైర్లు ఊడిన ఘటన మరవకముందే వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్ పూర్, షార్ట్ సర్క్యూట్‌తో సూపర్ లగ్జరీ బస్సు దగ్ధమైంది.

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

## వైరల్ న్యూస్..




## తిరుమలలో.. అది నిజమా?



**తిరుమల ప్రతినిధి, తొలి వెలుగు:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకన్న హుండీలో పాకిస్థాన్ కరెన్సీ. ఈ వార్త సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. దీంతో స్పందించిన ఈవో జవహర్ రెడ్డి అదంతా కేవలం ప్రచారమేనని, ఫేక్ ప్రచారాలను నమ్మవద్దని కోరారు. తిరుమలలో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించిన ఈవో... శ్రీవారిని దర్శించుకునే భక్తుల సంఖ్యను ఇప్పట్లో పెంచే ఆలోచన లేదని స్పష్టం చేశారు. కరోనా కేసులు తగ్గుముఖం పట్టే వరకు పెంచబోమన్నారు. పైగా థర్డ్ వేవ్ ప్రారంభంకాబోతున్నట్లు వార్తలొస్తున్న నేపథ్యంలో అచితూచి వ్యవహరిస్తామన్నారు.

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**

# జలసంద్రం

## ఏకమైన ఊరు ఏరు



- తెలంగాణలో రెడ్ అలర్ట్
- ప్రమాదం అంచుల్లో 9 జిల్లాలు
- ఏపీనీ వణికిస్తున్న అల్పపీడనం
- మరో మూడ్రోజులు భారీ వర్షాలు
- నీట మునిగిన నిర్మల్, భైంసా
- నిండుకుండల్లా ప్రాజెక్టులు, రిజర్వాయర్లు
- వందల గ్రామాల జలదిగ్బంధం
- స్తంభించిన జనజీవనం
- ఉగ్రగోదారి, పొంగిపొర్లుతున్న కృష్ణ
- ఉస్మాన్, హిమాయత్ సాగర్ లకు భారీ వరద
- మూసీ పరివాహక ప్రాంతాల్లో జాగ్రత్త

**హైదరాబాద్ ప్రతినిధి, జులై 23(తొలి వెలుగు):** ఊరు, ఏరు ఏకమవుతున్నాయి. వాగులు, వంకలు వాయు వేగంతో పోటెత్తుతున్నాయి. వరుణుడి దెబ్బకు తెలుగు రాష్ట్రాలు వణికిపోతున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో వర్షాలు దంచికొడుతున్నాయి. పల్లె, పట్నం తేడా లేకుండా తడిసి ముద్దవుతున్నాయి. రెండు రాష్ట్రాల్లోని అనేక చోట్ల కుంభవృష్టికురుస్తోంది. అతిభారీవర్షాలతో చాలాప్రాంతాలు ఇప్పటికే వరద గుప్పిట్లోకి వెళ్లిపోయాయి. తెలంగాణలో కొన్ని ప్రాంతాలపై వరుణుడు పగబట్టినట్టే చేస్తున్నాడు. కుమ్రం భీం జిల్లాలో అయితే విధ్వంసం సృష్టిస్తున్నాడు. ఇప్పటికే నిర్మల్, భైంసా పట్టణాలు నీట మునిగాయి. ప్రజలు ఇళ్ల నుంచి బయట అడుగుపెట్టే అవకాశమే లేకుండా పోయింది. ఇప్పటికీ అక్కడ వర్షం కురుస్తూనే ఉండటంతో వారు ఆందోళన చెందుతున్నారు.

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

## బతికుండగానే?

- అవినీతిలో గులాబీ గ్యాంగ్ క్రియేటివిటీ

**హైదరాబాద్ ప్రతినిధి, జులై 23(తొలి వెలుగు):** బరితెగింపునకు ఇది పరాకాష్ట. బతికున్న వ్యక్తులను బెదిరించి భూములనో, ఆస్తులనో లాక్కున్న గులాబీ గుండాలనే ఇప్పటిదాకా చూశాం. కానీ బతికున్న మనిషిని కాగితాల్లో చంపేసి.. లేని శవంపై పేలాలు ఏరుకున్న టీఆర్ఎస్ నేతల దుష్టపన్నాగం ఇది. వికారాబాద్ జిల్లాలోటీఆర్ఎస్ నేతలు బరితెగించారు. బతికుండగానే ఓ రైతును చనిపోయాడని నకిలీ పత్రాలు సృష్టించి...రూ. 5 లక్షలు కాజేసి జేబులు నింపుకున్నాడు. తీరా రైతు బంధు డబ్బులు ఆగిపోవడంతో..బాధితురాలు అధికారులను ఆశ్రయించగా అసలు విషయం వెలుగుచూసింది.

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

## ఈటలకు చెక్ పెట్టేందుకు?

**హైదరాబాద్ ప్రతినిధి, జులై 23(తొలి వెలుగు):** హుజురాబాద్ ఉప ఎన్నిక రెండు వైపులా ప్రతిష్టాత్మకంగా మారింది. ఎలాగైనా గెలిచి తనది గాలివాటం కాదని...తాను ఇన్నేళ్లుగా గెలిచింది కేసీఆర్ బొమ్మతోఅసలే కాదని నిరూపించే ప్రయత్నంలో ఈటల ఉండగా, ఈటలను ఓడించి ఇంటా బయటా అందరికీ స్ట్రాంగ్ మెసెజ్ పంపాలని కేసీఆర్ అంతేస్థాయిలో ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

## 'ఇంట' గెలిచినట్టేనా?

### ఎంట్రీలోనే రచ్చరచ్చ



**హైదరాబాద్ ప్రతినిధి, జులై 23(తొలి వెలుగు):**

వచ్చి నెలకూడా కానేలేదు. వరుస పోరాటాలతో వేడెక్కించేశారు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. ఒక్క పిలుపుతో అప్పుడే రెండుసార్లు రాజ్‌భవన్‌ను ముట్టడించే పనిని దిగ్విజయం చేసుకున్నారు. ఆశ్చర్యంగా తెలంగాణ వచ్చిన తర్వాత ఎన్నడూ లేని ఎనర్జీతో కేడర్ కదం తొక్కింది. కాంగ్రెస్ అనుబంధ సంఘాలు సైతం యాక్టివ్‌గా మారి.. వాయిస్ రైజ్ చేశాయి. అయితే ఇప్పుడు అందరిదీ ఒకే డౌట్.. సాధారణంగా ఇంట గెలిచి రచ్చ గెలవమన్నారు పెద్దలు. మరి రేవంత్ రెడ్డి ఇంట గెలిచినట్టేనా అని?

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

## నిద్రలేని రాత్రులు

### ఓడిపోతే.. ఇజ్జత్ కా సవాల్..!

ఆ మధ్య బాగా ఫేమస్ అయిన ఓ సినిమాలో హీరో అంటాడు. కొన్నిసార్లు పట్టుకోవటం కంటే వదిలేస్తేనే బెటర్ అని. మరి ఆ సినిమా సారు చూశాడో లేదో గానీ, ప్రస్తుతం నిరంతరం అదే ఆలోచన కేసీఆరు కంటిమీద కునుకు లేకుండా చేస్తోందని తెలుస్తోంది. ఈటలనేదో భయభ్రాంతులకు గురిచేయాలని అనుకుంటే.. పాపం ఉల్టా సారువారే చింతాక్రాంతులైనట్టు సమాచారం. ఏదో ఫాంహౌజ్ లో వున్నామా.. ప్రగతి భవన్ వచ్చామా..! కుదిరితే మీడియాతో నాలుగు మాటలు.. కప్పు కాఫీలా గడిచే లైఫ్ కాస్తా.. నరకప్రాయంగా మారిందని విశ్వసనీయవర్గాల భోగట్టా.

- కేసీఆర్ వర్సెస్ ఈటలగా మారిన సీన్
- అనవసరంగా పెట్టుకున్నానా!
- పగలూ, రాత్రీ.. కళ్ల ముందు హుజూరాబాదే..!
- ఈటలను అవమానించకుండా వుండాల్సిందా!
- ఈ దెబ్బకు కారు..సారు..ఫ్యూచర్ లో రారా..?





https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

## ఆపరేషన్ కోవర్ట్

- మొన్న రమణ, నిన్న కౌశిక్ నేడు మోత్కుపల్లి
- ఇలా ఇంకెందరున్నారు?
- అధికారం కోసం వంచన..!

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**

https://tolivelugu.com/

## కేసీఆర్.. కేసులకు సిద్ధమా?

- హామీలు తప్పితే..కోర్టు మెట్లు ఎక్కొచ్చు
- ఢిల్లీ హైకోర్టు సంచలన తీర్పు
- ప్రజలకు ఆ రైట్ ఉందన్న కోర్టు






**హైదరాబాద్ ప్రతినిధి, జులై 23(తొలి వెలుగు):**

పూటకోహామీ... రోజుకోపథకం...కానీ అమలుకు నోచుకోలేదు. కేసీఆర్ చెప్పిన దళితులకు మూడెకరాల భూమి, అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక సహాయంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం, నిర్వాసితులకు ఇంటికో ఉద్యోగం, అతి త్వరలో జాబ్ నోటిఫికేషన్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో. ఇక ఉప ఎన్నికల సందర్భంగా కేసీఆర్ ఇచ్చే వరాల జల్లులకు ఇప్పటికి నిధులు విడుదల కాలేదు. హుజూర్ నగర్ నుండి మొన్నటి నాగార్జున సాగర్ వరకు ఇదే తంతు. సీఎం హోదాలో కేసీఆర్ చెప్పినవి చేయకుంటే ఎవరు అడగాలి...? ప్రతిపక్షాలు మాట్లాడితే తెలంగాణ వ్యతిరేకిగా ముద్రవేసే కేసీఆర్ ను ప్రశ్నించే వ్యవస్థే లేదా...? ఆయన మోసం చేశాడని కేసులు పెట్టలేమా...? అంటే హామీలిచ్చి మాటతప్పే సీఎంలపై కేసులు పెట్టొచ్చంటోంది ఢిల్లీ హైకోర్టు.

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

## ప్రాణం తీసిన థియేటర్

### రూ. 7 కోట్ల ఫైన్



**బర్మింగ్‌హామ్, తొలివెలుగు :** సినిమా థియేటర్‌లోని సీట్ల నిర్వహణలో విఫలమై యూకేలో ఓ కంపెనీ.. కోట్ల రూపాయలు జరిమానా చెల్లించాల్సి వచ్చింది. యాజమాన్యం నిర్లక్ష్యం.. ఓ ప్రేక్షకుడి చావుకు కారణం కావడంతో బర్మింగ్‌హమ్‌లోని న్యాయం స్థానం అక్కడి వీయూ ఎంటర్‌టైన్‌మెంట్‌కు మిలియన్ యూస్ డాలర్ల ఫైన్ వేసింది.

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**

## హుజురాబాద్ టీఆర్ఎస్ అభ్యర్థి..?

- ఈ ఎన్నారై ఖాయమా!

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**